# ఎన్నికల నియమావళిని పాటించాలి



జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- ఎన్నికల అధికారులకు శిక్షణ

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 30: అధికారులు ఎన్నికల నియమావళికి లోబడి విధులు నిర్వహించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఎన్నికల అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని చెప్పారు. అన్నిరకాల టీంలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, ఎలక్షన్‌కు సంబంధించిన ప్రతి అంశం, ప్రతి నిబంధనపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రజల నుంచి ఎలక్షన్‌కు సంబంధించి టోల్ ఫ్రీ నంబరు 1950కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనధికారికంగా డబ్బు, ఇతర వస్తువుల రవాణా జరుగకుండా చూడాలని, పట్టుబడిన వాటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డబ్బులకు సంబంధించి రిలీజింగ్ కమిటీకి మాత్రమే రిలీజ్ చేసే అధికారం ఉంటుందన్నారు. అన్ని రకాల టీంలు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఎలక్షన్ విధుల్లో పాల్గొనే సిబ్బంది సోషల్ మీడియాలో పాల్గొనరాదని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు, నయమావళికి సంబంధించిన విషయాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకర, కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ తిరుపతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 30 : మంత్రి కేటీఆర్ జిల్లాలో ఈ నెల 3న ప్రారంభించనున్న కార్యాలయాలు, భవనాలు, కాంప్లెక్స్‌ల వద్ద ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి ప్రారంభించనున్న జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయం, సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, నూకపెల్లిలోని డబుల్ బెడ్రూం ఇండ్లు, జిల్లా కేంద్రంలో హెలీప్యాడ్, ధర్మపురిలో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌లను ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌తో కలిసి శనివారం కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఇన్‌చార్జి అధికారులు ఎప్పకప్పుడు పనులను పర్యవేక్షిస్తూ సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివకార, ఆర్డీవో నరసింహమూర్తి, సంబంధిత అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.



ఎండపల్లి మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు సింహాచలం జగన్

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జగన్

వెల్గటూర్, సెప్టెంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్తా ఒక సైనికుడి వలే పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్ పిలుపునిచ్చారు. శనివారం ఎండపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్తా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 3న ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తీసుకొచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు చింతల తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చొప్పదండి బుచ్చిలింగం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ సలీం, యూత్ అధ్యక్షుడు రామగిరి మల్లేశ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ రియాజ్, నాయకులు కోడి గంగయ్య, దుర్గం తిరుపతి, రాజేశ్వర్‌రెడ్డి, మ్యాకల రాజేశం, పడిదం వెంకటేశ్, గ్రామాధ్యక్షులు మ్యాకల అంజయ్య, వనం రమణయ్య, అరికిల్ల మహేందర్, శ్రీపతిరావు, మామిడిపల్లి రామయ్య, కొమ్ము సంజీవ్, గందం తిరుపతి, మహిళా ఆర్గనైజర్స్ మంగ, మౌనిక, పవిత్ర, పద్మ, వాణి, దుశ్యంతరాణి పాల్గొన్నారు.

# ఫేస్‌బుక్ మిత్రుల ఔదార్యం



ఫేస్‌బుక్ మిత్రులు అందించిన సాయంతో కిరాణం షాపు ఏర్పాటు చేసుకున్న రాజు

- పోలియో బాధితుడికి రూ.1.18 లక్షల ఆర్థిక సాయం

ధర్మపురి,సెప్టెంబర్30: పోలియో బాధితుడి ఫేస్‌బుక్ మిత్రులు రూ.1.18లక్షలు అందజేసి అండగా నిలిచారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం పెరికిపాలెం గ్రామానికి చెందిన అలవాల రాజు పుట్టుకతో పోలియో బాధితుడు. డీఈడీ పూర్తి చేసిన రాజు కొద్ది సంవత్సరాలు ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇంటిలో నివసిస్తూ భార్య,పిల్లలను పోషించుకున్నాడు. ఏడాదిగా రాజుకు పోలియో కారణంగా ఎడమకాలు చచ్చుబడిపోయి నడవడం తీవ్ర ఇబ్బందిగా మారడంతో ఉద్యోగం మానేయాల్సి వచ్చింది. దీంతో భార్య, ఇద్దరు పిల్లలను పోషించడం కష్టంగా మారింది. కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సి వచ్చింది. రాజు కుటుంబ దీనస్థితిని అక్కడి ఫేస్‌బుక్ మిత్రుల ద్వారా తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేశ్ స్పందించి రాజుకు ఓ కిరాణం షాపు ఏర్పాటు చేయించి కుటుంబానికి అండగా ఉందామని ఫేస్‌బుక్ మిత్రులను కోరుతూ, రాజు బ్యాంకు ఖాతా వివరాలతో సెప్టెంబర్ 4న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశాడు. ఈ పోస్టుకు స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు రాజు బ్యాంకు ఖాతాలో రూ.1.18 లక్షలు జమచేశారు. ఈ సాయంతో రాజు తన ఇంటివద్ద కిరాణం షాపును ఏర్పాటు చేసుకున్నాడు. ఈ సందర్భంగా రాజు కుటుంబసభ్యులు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన ఫేస్‌బుక్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేద్దాం



తిమ్మాపూర్‌లో నాయకులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి దండవేణి గంగమల్లయ్య

ధర్మపురి, సెప్టెంబర్ 30: ధర్మపురి నియోజకవర్గంలో ఈ నెల 3న నిర్వహించే ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఆయా గ్రామాల ఇన్‌చార్జిలు బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. మంత్రి ఈశ్వర్ ఆదేశాల మేరకు మండలంలోని బూరుగుపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇన్‌చార్జి దండవేని గంగమల్లయ్య ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ధర్మపురిలో నిర్వహించే కేటీఆర్ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తిమ్మాపూర్, బూరుగుపల్లి సర్పంచులు శేఖర్, తిరుపతి, తిమ్మాపూర్ పీఏసీఎస్ చైర్మన్ సాయిని సత్యనారాయణ, సీనియర్ నాయకులు కస్తూరి నాగభూషణం, బిసగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య

- కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య
- వేస్ట్ టు వండర్‌లో విద్యార్థులకు బహుమతుల ప్రదానం

కోరుట్ల, సెప్టెంబర్ 30: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్చతా హి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వేస్ట్ వండర్ వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసు నుంచే ప్రకృతికి హాని చేసే వస్తువులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంట్లో వాడి పడేసే వ్యర్థ పదార్థాలను ఇంటి ముందుకు వచ్చే పారిశుధ్య వాహన సిబ్బందికి అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పనికి రాని వస్తువుల నుంచి తయారు చేసిన నూతన ఆవిష్కరణలను పరిశీలించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మహేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడెల భూపతి, ఉపాధ్యాయులు నాగరాజు, మనోహరాచారి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ కార్యాలయం వద్ద చేప పిల్లల పంపిణీ

వెల్గటూర్, సెప్టెంబర్ 30: తెలంగాణ ప్రభుత్వం గంగపుత్రులకు ఉచితంగా అందజేస్తున్న చేప పిల్లలను శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద అందజేశారు. మండలంలోని 8 గ్రామాల్లో ఉన్న 27 చెరువుల్లో 2 లక్షల 63 వేల 910 చేప పిల్లలను గంగపుత్రుల సొసైటీల సభ్యులకు అందజేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కునమల్ల లక్ష్మి, ఎంపీడీవో ఆకుల సంజీవరావు, ప్రసాద్‌బాబు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



వెల్గటూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

# 5న రెడ్ల ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి, సెప్టెంబర్ 30: రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో హలో రెడ్డి... చలో జగిత్యాల నినాదంతో ఈ నెల 5న మేడిపల్లి పీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి మండలం నుంచి పెద్ద సంఖ్యలో రెడ్డి కుల బాంధవులు హాజరు కావాలని జిల్లా నాయకుడు మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గొల్లపల్లితో పాటు శ్రీరాములపల్లి, రాఘవపట్నం, వెనుగుమట్ల గ్రామాల్లోని రెడ్డి కులస్తులను కలిసి రెడ్ల ఆత్మీయ సమ్మేళనం గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గొల్లపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు పీసు తిరుపతిరెడ్డి, మోహన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, స్వామిరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.